ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.14.12.2024 సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్ సభ ఈ రోజు పునః ప్రారంభమైనప్పుడు భారత రాజ్యాంగం 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన ప్రత్యేక చర్చ కొనసాగుతోంది.
2. ఒకే దేశం ఒకే ఎన్నికకు సంబంధించిన బిల్లును లోక్ సభలో సోమవారం నాడు ప్రవేశపెట్టనున్నారు.
3. నిరంతరం పరిణామం చెందుతున్న యుద్ధ రీతులు, విస్తరిస్తున్న వైమానిక దళ ప్రధాన్యతల నేపధ్యంలో నైపుణ్యాలను, పరిజ్ఞానాలపై అవగాహన ఎప్పటికప్పుడు పెంచుకోవాలని ఎయిర్ ఛీఫ్ మార్షల్ AP సింగ్ శిక్షణ పొందిన ఫ్లైట్ కాడెట్స్ కు సూచించారు.
4. శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిశ నాయకే మూడు రోజుల పర్యటనకై రేపు భారత్ కు రానున్నారు.

---------------------------------------------------

**LS-CONSTITUTION DISCUSSION**

లోక్ సభ ఈ రోజు పున ప్రారంభమైనప్పుడు భారత రాజ్యాంగం 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన ప్రత్యేక చర్చ కొనసాగుతోంది. ఈ సందర్భంగా పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ..డాక్టర్

బీమ్ రావు అంబేడ్కర్ రాజ్యాంగ నిర్మాణం చేశారన్నారు. రాజ్యాంగ స్పూర్తితో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సబ్ కా సాత్ సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ సబ్ కా ప్రయాస్ మంత్రాలతో పని చేస్తున్నారన్నారు. స్వాతంత్ర్యం తర్వాత దేశంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు లభించాయన్నారు. భారత్ లో మైనార్టీల రక్షణ పట్ల ఎటువంటి వివక్ష లేదని వారికి చట్టభద్రత ఉన్నదని పేర్కొన్నారు. దేశంలోని ఆరు అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం కోసం పలు పథకాలు అమలయ్యాయని పేర్కొన్నారు. దేశం గురించి మాట్లాడేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దీని కారణంగా విశ్వవ్యాప్తంగా మన దేశ గుర్తింపు పై ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు. సభలో చర్చ కొనసాగుతోంది.

**NSD**

---------------------------

**BILLS-ONE NATION ONE ELECTION**

ఒక దేశం ఒక ఎన్నిక కు సంబంధించిన బిల్లును లోక్ సభలో సోమవారం నాడు ప్రవేశపెట్టనున్నారు. ఈ సందర్బంగా కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేగ్వాల్ రాజ్యాంగ 129వ సవరణ బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల న్యాయ సూత్రాల సవరణ బిల్లులను దిగువ సభలో ప్రవేశపెడతారు. ఇటీవలే దేశవ్యాప్తంగా ఏకకాలంలో ఎన్నికలు జరిపేందుకు ఒక దేశం ఒక ఎన్నికకు సంబంధించి ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి సంఘం చేసిన సిఫారసులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ అధ్యక్షతన ఏర్పాటైన ఈ సంఘం రాజకీయ పార్టీలు, నిపుణులు ఈ అంశానికి సంబందించిన అందరి భాగస్వామ్యంతో విస్తృత చర్చలు జరిపింది. కమిటీ సిఫారసులను రెండు దశల్లో అమలు చేయనున్నారు.

**NSD**

----------------------------------

**Passing Out Parade Air force**

భారత వాయు సేన వివిధ విభాగాలలో శిక్షణ ముగించుకున్న 200 మంది పైగా ఫ్లైట్ కాడెట్స్ కు ఛీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్, ఎయిర్ ఛీఫ్ మార్షల్ AP సింగ్ వింగ్స్ ప్రదానం చేశారు. హైదరాబాద్ సమీపంలోని ఎయిర్ ఫోర్స్ అకాడమీ లో శిక్షణ ముగించుకున్న ఫ్లైట్ క్యాడెట్స్ ఈ ఉదయం చేసిన పాసింగ్ అవుట్ పెరేడ్ ను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఎయిర్ ఛీఫ్ మార్షల్ AP సింగ్ మాట్లాడుతూ, నిరంతరం పరిణామం చెందుతున్న యుద్ధ రీతులు, విస్తరిస్తున్న వైమానిక దళ ప్రధాన్యతల నేపధ్యంలో నైపుణ్యాలను, పరిజ్ఞానాలపై అవగాహన ఎప్పటికప్పుడు పెంచుకోవాలని సూచించారు. భారత వాయు సేన ఆదర్శాలను ఇనుమడింపచేయాలని కోరారు.

**( Sound Byte - AP Singh)**

అంతకు ముందు, ఫ్లైట్ కేడెట్లు నిర్వహించిన కవాతుకు పరాగ్ ధనకర్ నేతృత్వం వహించారు. అకాడమీ డైరెక్టర్ శిక్షణ ముగించుకున్న ఫ్లైయింగ్ ఆఫీసర్లచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సారంగ్ హెలికాప్టర్లు, సూర్యకిరణ్, సుఖోయ్ యుద్ధ విమానాలు చేసిన విన్యాసాలూ సందర్శకులను అబ్బుర పరిచాయి.

**MSL**

-----------------------------------

**UTTARAKHAND-IMA**

ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లోని భారత సైనిక అకాడమీ (IMA)లో పాసింగ్-అవుట్ పరేడ్ లో భారత సైన్యంలోకి ఈరోజు 456 మంది కొత్త సైనికాధికారులు చేరనున్నారు. ఈ క్యాడెట్‌లు శిక్షణలో ఆఖరి దశను పూర్తి చేసుకున్న తర్వాత,

వారు అధికారికంగా భారత సైన్యంలో అంతర్భాగమవుతారు. భారత్ మిత్ర దేశాలకు చెందిన 35 మంది క్యాడెట్లు తో సహ మొత్తం 491 మంది ఈ వేడుకలో పట్టభద్రులవుతారు. నేపాలీ ఆర్మీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ (COAS) జనరల్ అశోక్ రాజ్ సిగ్డెల్ కవాతులో గౌరవ వందనం స్వీకరించనున్నారు.

**NSD**

-------------------------

**REV PM-NATIONAL CONFERENCE**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు కొత్త ఢిల్లీలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల నాల్గవ జాతీయ సమావేశానికి అధ్యక్షత వహిస్తున్నారు. నిన్న ప్రారంభమై మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశంలో ఉమ్మడి అబివృద్ధి ప్రణాళికల రూపకల్పన అమలుపై దృష్టి పెడుతూ రాష్ట్రాల భాగస్వామ్యంతో సరైన చర్యలు చేపట్టేందుకు మార్గ దర్శకాలు రూపొందిస్తారు. ఈ సదస్సు కేంద్ర, రాష్ట్రాల మధ్య సహకార సమాఖ్య స్ఫూర్తిని పెంపొందించేందుకు, వేగవంతమైన అభివృద్ధిని సాధించడంలో సహకారాన్ని మరింత పెంచుకునే లక్ష్యంతో జరుగుతోంది. ఈ తరహ్ సమావేశం 2022 జూన్ లో ధర్మశాలలో జరిగింది. తదుపరి సమావేశం 2023 జనవరిలో, మూడవ సమావేశం అదే సంవత్సరం డిసెంబర్ లో కొత్త ఢిల్లీలో జరిగింది.

**NSD**

--------------------

**RBI-AGRICULTURE LOAN**

భారతీయ రిజర్వు బ్యాంకు ఎటువంటి ఆస్తుల తనఖా లేని వ్యవసాయ రుణ పరిధిని 1.6 లక్షల నుండి 2 లక్షలకు పెంచినట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం వచ్చే ఏడాది జనవరి ఒకటో తేదీ నుండి అమలులోకి రానుంది. రైతులకు,వ్యవసాయ

అభివృద్ధి కార్యక్రమాలకు తగిన వనరులు అందుబాటులో ఉండేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

**NSD**

-------------------------------

## MEA-SRI LANKA PREZ VISIT

శ్రీలంక అధ్యక్షుడు అనురా కుమార దిశ నాయకే మూడు రోజుల పర్యటనకై రేపు భారత్ కు రానున్నారు. ఆయన మన దేశ పర్యటనకు అధ్యక్ష హోదాలో రావడం ఇదే మొదటిసారని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు. ధిశ నాయకే రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకుంటారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పరస్పరం ఆసక్తి గల ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై చర్చిస్తారు. శ్రీలంక అధ్యకుడు కొత్త ఢిల్లీలో వాణిజ్య కార్యక్రమంలో పాల్గొంటారు.  బోద్ గయ్ ని సందర్శిస్తారు. ఈ పర్యటన ఇరు దేశాల మధ్య బహుముఖ, ప్రయోజనకర సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుందని రణధీర్ జైశ్వాల్ తెలిపారు. ఇలా ఉండగా, పశ్చిమ ఆసియాలో దిగుబడిపైన, భారత పౌరులను వెనక్కి తీసుకువచ్చే అంశంపై జైశ్వాల్ మాట్లాడుతూ... స్వదేశానికి రావాలని భావిస్తున్న 77 మందిని సిరియా నుంచి తరలించినట్లు చెప్పారు.

**NSD**

---------------------------

**SL-BOND RESTRUCTURING**

ఆర్థిక పురోగమన ప్రయత్నాల్లో భాగంగా శ్రీలంక తన అంతర్జాతీయ రుణ బాండ్ల పునర్ వ్యవస్థీకరణ మైలు రాయిని పూర్తి చేసింది. దీనిలో భాగంగా బకాయి పడిన పాత అంతర్జాతీయ సావరిన్ బాండ్లను ఈ ఏడాది నవంబర్ 25న కొత్తగా జారీ చేసిన బాండ్లతో మార్పిడి చేస్తారని ఆ దేశ ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ మార్పిడి కార్యక్రమానికి మంచి స్పందన రాగ 98 శాతం అంతర్జాతీయ బాండ్లను మార్పిడి చేస్తారు. అంతర్జాతీయంగా, దేశీయంగా బాండు కొనుగోలుదారుల నమ్మకానికి ఈ చర్య గుర్తుగా ఆ దేశ అధ్యక్షుడు అనుర  కుమార దిశనాయకే అభివర్ణించారు.

**NSD**

-------------------------------

**REV JAISHANKAR-PORTUGAL MINISTER**

విదేశాంగ మంత్రి డా. ఎస్. జైశంకర్ నిన్న న్యూఢిల్లీలో పోర్చుగల్ విదేశాంగ మంత్రి పాలో రాంగెల్‌తో ప్రతినిధి స్థాయి చర్చలు జరిపారు. చర్చల సందర్భంగా, వాణిజ్యం పెట్టుబడులు, రక్షణ, విజ్ఞాన, సాంకేతిక పరిజ్ఞాన,, పర్యాటక, సంస్కృతి  ప్రజలతో ప్రజల సంబంధాలతో సహ్ ద్వైపాక్షిక సంబంధాల   మొత్తం పరిధిని ఇరువురు నాయకులు సమీక్షించారు. సమాచార సాంకేతిక పరిజ్ఞానం, అంకుర పరిశ్రమలు, ఆవిష్కరణలు, పునరుత్పాదక ఇంధనం, హరిత ఇంధనం  వలసలు,  యువత, నైపుణ్యం కలిగిన కార్మికులు   నిపుణుల చైతన్యం వంటి రంగాలలో సహకారానికి పెరుగుతున్న అవకాశాలను కూడా వారు గుర్తించారు. ఇరువురు మంత్రులూ పరస్పర ఆసక్తితో కూడిన అంతర్జాతీయ  ప్రాంతీయ పరిణామాలపై అభిప్రాయాలను పంచుకున్నారు.

**NSD**

----------------------------

**IMD WEATHER**

రానున్న రెండు మూడు రోజుల్లో వాయువ్య, మధ్య భారతదేశంలో ఒక మాదిరి చలిగాలుల నుండి తీవ్రమైన చలిగాలుల పరిస్థితులు కొనసాగుతాయని భారత వాతావరణ శాఖ (IMD) తెలిపింది. వచ్చే రెండు రోజుల్లో జమ్మూ-కశ్మీర్, లడఖ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో చలిగాలులు వీస్తాయని  తెలిపింది. తూర్పు భారతదేశంలో, ఈ పరిస్థితులు నేడు గంగానది పశ్చిమ బెంగాల్, బీహార్  జార్ఖండ్‌లో ఉంటాయని పేర్కొంది.  ఇదిలా ఉండగా, ఈరోజు  రేపు ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో ప్రధానంగా ఉపరితల గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ సంస్థ తెలిపింది. ఢిల్లీ-ఎన్‌సిఆర్ ప్రాంతం కూడా అర్ధరాత్రి వేళల్లో  పొగమంచు కురుస్తుందని పేర్కొంది.

**NSD**

-------------------------

**ALLU ARJUN**

హైదరాబాద్ లోని సంధ్య థియేటర్ తొక్కిసలాట వ్యవహారంలో నటుడు అల్లు అర్జున్ తో పాటు మరో ఇద్దరిని బెయిల్ పై విడుదల చేసినట్లు చంచల్ గూడ జైలు అధికారులు తెలిపారు. నిన్న రాత్రి 10 గంటల తర్వాత బెయిల్ అందడంతో... ఇవాళ ఉదయం విడుదల చేసినట్లు పేర్కొన్నారు. డిసెంబర్ నాలుగో తేదిన పుష్ప-2 ప్రత్యేక షో సమయంలో సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో మహిళ మరణించిన కేసులో అల్లు అర్జున్ కు నాంపల్లి కోర్టు నిన్న 14 రోజుల రిమాండ్

విధించడంతో పోలీసులు జైలుకు తరలించారు. అదే సమయంలో అల్లు అర్జున్ వేసిన క్వాష్ పిటిషన్ ను విచారించిన హైకోర్టు, మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో జైలు అధికారులు ఈ ఉదయం ఆయన్ను విడుదల చేశారు. కాగా, జైలు నుంచి ఇంటికి చేరుకున్న అల్లు అర్జున్ మీడియాతో మాట్లాడుతూ...చట్టాన్ని గౌరవించి విచారణకు సహకరిస్తానని చెప్పారు.

**Desk**

----------------------------

**REV CRICKET-IND AUS**

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్, ఆస్ట్రేలియా మధ్య బ్రిస్బేన్‌లోని గబ్బా వేదికగా ఈరోజు ప్రారంభమైన మూడో క్రికెట్ టెస్ట్ మ్యాచ్ కు వర్షం వల్ల అంతరాయం కలిగింది. బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా జట్టు తమ తొలి ఇన్నింగ్స్‌లో మ్యాచ్కు అంతరాయం కలిగే సమయానికి వికెట్ నష్టపోకుండా 28 పరుగులు చేసింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్ ప్రస్తుతం 1-1తో సమంగా ఉంది.

**NSD**

-----------------------------------

**PKM** **DP-I**

**14.12.2024**

**REV PM-NATIONAL CONFERENCE**

**Prime Minister Narendra Modi is chairing the fourth National Conference of Chief Secretaries in New Delhi. The three day Conference began yesterday will emphasise on the evolution and implementation of a common development agenda and blueprint for cohesive action in partnership with the States.** The conference aims to further strengthen the partnership between the Centre and State Governments, with a focus on enhancing cooperative federalism and

ensuring better coordination to achieve faster growth and development. The first such conference was held in Dharamshala in June 2022, followed by the second edition in January 2023 and the third edition in December last year in New Delhi. Our correspondent reports that Chief Secretaries, senior officials of all States and Union Territories and domain experts among others will be present at the Conference.

The Conference of Chief Secretaries has been a key initiative driven by the Prime Minister Modi's vision of fostering stronger collaboration between the Centre and States. The fourth National Conference is focused on the theme 'Promoting Entrepreneurship, Employment and Skilling - Leveraging the Demographic Dividend' covering best practices and strategies for States and Union Territories to follow. Under this theme, special emphasis will be given on six areas: Manufacturing, Services, Rural Non-farm, Urban, Renewable Energy, and Circular Economy. During the conference, four special sessions will also be held on Frontier Technology for Viksit Bharat, Developing Cities as Economic Growth Hubs, Economic Reforms in States for Investment, and Capacity Building through Mission Karmayogi.

***<><><>***

**SUMIT/DIPENDRA/1052 HRS**

**REV CRICKET-IND AUS**

The third Cricket Test match of Border-Gavaskar Trophy between India and Hosts Australia began at the Gabba in Brisbane today. Rain interrupted the play multiple times in the first session. Put into bat, the Hosts were 28 for no loss at lunch, in their first innings. We have a report:

**MEA-SRI LANKA PREZ VISIT**

Sri Lanka President Anura Kumara Dissanayake will be on a three-day visit to India starting tomorrow. Briefing the media yesterday, External Affairs Ministry Spokesperson Randhir Jaiswal said this would be Mr. Dissanayake's first visit since his election as the President of Sri Lanka. He also mentioned that during his three-day visit, Mr. Dissanayake will meet President Droupadi Murmu and hold discussions with Prime Minister Narendra Modi on bilateral, regional, and international issues of mutual interest. Mr. Jaiswal added that the Sri Lankan President will also attend a

business event in the national capital and will visit Bodh Gaya in Bihar. The spokesperson further noted that the visit will strengthen the multifaceted and mutually beneficial cooperation between the two countries. Regarding repatriation efforts for Indians in West Asia, MEA Spokesperson Randhir Jaiswal said 77 Indians who wished to return to India have been evacuated from Syria. He mentioned that these 77 individuals were evacuated through Lebanon, with close coordination from the embassies in Lebanon and Syria.

**UTTARAKHAND-IMA**

The Indian Army is going to get 456 new military officers today, with a passing-out parade scheduled at the Indian Military Academy (IMA) at Dehradun in Uttarakhand. As these cadets march through the final step, they will officially become an integral part of the Indian Army. A total of 491 Gentleman Cadets, including 35 from friendly foreign nations, will graduate in this ceremony. Chief of the Army Staff (COAS) of the Nepali Army, General Ashok Raj Sigdel, will take the salute at the parade.

**IMD WEATHER**

The India Meteorological Department (IMD) has said, cold wave to severe cold wave conditions will continue over Northwest and Central India during the next two to three days. The weather agency said, cold wave conditions will prevail over parts of Jammu-Kashmir, Ladakh, Punjab, Haryana, Chandigarh, Rajasthan, Uttar Pradesh, Madhya Pradesh and Chhattisgarh during the next two days. In East India, these conditions will prevail over Gangetic West Bengal, Bihar and Jharkhand today.Talking to media, IMD scientist Dr Soma Sen Roy said, the sudden dip in temperatures in the North India was due to the western disturbanceSB<https://x.com/ANI/status/1867520402257596707> ]Meanwhile, the weather agency has said, the predominant surface wind is likely in Delhi-NCR today and tomorrow. Delhi- NCR region will also witness smog and mist in the late night hours.

**REV JAISHANKAR-PORTUGAL MINISTER**

External Affairs Minister Dr. S. Jaishankar held delegation level talks with Portugal's Foreign Minister Paulo Rangel in New Delhi yesterday. During the talks, the two leader reviewed the entire spectrum of bilateral ties including trade and investment, defence, science and technology, tourism, culture, and people to people ties. They also noted the growing potential for collaboration in sectors such as IT, startups and innovation, renewable energy, green hydrogen and migration and mobility of youth,

skilled workers and professionals. Both Ministers also exchanged views on global and regional developments of mutual interest. They agreed to continue the existing close cooperation in regional and multilateral fora including at the United Nations. Our correspondent reports that the bilateral ties between India and Portugal got a renewed push and momentum after the meeting of Prime Minister Narendra Modi and Prime Minister of Portugal Luis Montenegro last month, during the G20 Summit at Rio in Brazil. The visit of Portugal's Foreign Minister is expected to further strengthen the bilateral relations between the two countries and give impetus to the ongoing transformation of this historical relationship to a forward looking contemporary partnership.

**PKM DP-II 14.12.2024**

**SL-BOND RESTRUCTURING**

Sri Lanka has completed its international bond restructuring, marking a significant milestone in its economic recovery efforts. In a statement, Sri Lanka’s Ministry of Finance announced that the restructuring involved an exchange of defaulted International Sovereign Bonds (ISBs) for new securities that were launched on 25th November. The initiative saw a good participation, with nearly 98% of outstanding ISBs expected to be converted.

President Anura Kumara Dissanayake described the development as a vote of confidence from both international and domestic bondholders.

Sri Lanka had defaulted on its external debt obligations in April 2022 at the peak of the economic crisis. The island nation grappled with a shortage of essentials which was caused due to a forex crisis making it difficult to import several essential commodities. With generous assistance of 4.5 billion dollars from India, and securing of an IMF financing package of 2.9 billion dollars, the island has made efforts towards recovery. In addition, the debt restructuring efforts led by the Official Creditor Committee co chaired by India, France and Japan helped the island to finalise debt restructuring with moratorium on debt repayments until 2028 and deferred payments until 2042.

**<>Dr. Ahmed Muyeen Farooqi/Colombo/Mail/1054**

**PKM:MK DPP 14.12.2024**

**BILLS-ONE NATION ONE ELECTION**

Two bills related to One Nation, One Election are scheduled to be introduced in the Lok Sabha on Monday. Union Law Minister Arjun Ram Meghwal will introduce The Constitution (129th Amendment) Bill and The Union Territories Laws (Amendment) Bill in the Lower House.

Recently, the government has accepted the recommendations of the High Level Committee constituted for exploring the idea of One Nation, One Election, paving the way for simultaneous elections across the country. A high-level committee constituted under the chairmanship of former President Ram Nath Kovind held extensive deliberations with stakeholders, including political parties and experts. This will be implemented in two phases. In the first phase, Lok Sabha and Assembly elections will be held simultaneously, while local bodies elections like panchayats and municipalities will be conducted within 100 days of general elections.

**<>Parliament Team/mail/1126**

**PKM DPP 14.12.2024**

**LS-CONSTITUTION DISCUSSION**

The Lok Sabha today resumed special discussion on the glorious journey of 75 years of the Constitution of India. Speaking during the discussion, Parliamentary Affairs Minister Kiren Rijiju lauded the contribution of Dr. Bhimrao Ambedkar in framing the constitution. He said, Prime Minister Narendra Modi is working with the mantra of Sabka Sath, Sabka Vikas, Sabka Vishwas and Sabka Prayas in tune with the constitutional spirit. He said that the country ensured equal rights for everyone right after Independence. He emphasized that there is no discrimination against minorities in the country and minorities in India are getting legal protection. He said, several schemes have been implemented for the welfare of the six minorities' communities in the country. He pointed out that people should be careful about what they say about India because it affects the country's global image. Discussion is underway.

**<>Parliament Team/mail/1146 hrs.**

**PKM DP-I**

**14.12.2024**

**RBI-AGRICULTURE LOAN**

The Reserve Bank of India has announced an increase in the limit for collateral-free agricultural loans from 1.6 lakh to 2 lakh rupees. It will be effective from 1st January next year. In a statement, the Agriculture and Farmers Welfare Ministry said that the aim of the decision is to provide enhanced financial access to farmers, ensuring they have sufficient resources to meet their operational and developmental needs. It also added that this decision acknowledges the impact of inflation and the increasing cost of agricultural inputs on farmers.

The Ministry also expects that by streamlining loan disbursement, the initiative will increase the uptake of Kisan Credit Card loans allowing farmers to invest in agricultural operations.

**<><><>SUMIT/1139HRS**